www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

ఆది వారం

19. 06. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-107

పేజీలు - 4   వెల రూ. 5

ఎడిటర్ :

గోసుకొండ పృధ్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# ఉద్రిక్తంగా మారిన రాకేశ్ అంతిమయాత్ర

## దిశలేని పథకం అగ్నిపథ్

- యువతకు అండగా కాంగ్రెస్ ఉంటుంది
- అహింసా పద్ధతిలోనే పోరాట ఉండాలి
- యువతకు సోనియా భరోసా


2వ

**న్యూఢిల్లీ, జూన్ 18 (అక్షర వెలుగు):** కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన అగ్నిపథ్ స్కీమ్‌కు దిశలేదని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధినేత్రి సోనియా ఆస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. యువత స్వరాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఆమె అన్నారు. దేశవ్యాప్తంగా ఆ స్కీమ్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో ఆమె స్పందించారు. ఆర్మీ ఉద్యోగం ప్రయత్నిస్తున్న యువత శాంతియుతంగా, అహింసా పద్ధతిలో తమ డిమాండ్ల కోసం పోరాటం చేయాలని సోనియా కోరారు. నిరసన చేపడుతున్న యువతకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఉందని, అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేసే వరకు పోరాటం

## బిఎస్ఎన్ఎల్ కార్యాలయంపై దాడికియత్నం

**వరంగల్, జూన్ 18 (అక్షర వెలుగు):** రాకేష్ అంతిమయాత్ర మొదలు వరంగల్‌లో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. తొలుత రైల్వే స్టేషన్ దగ్గరికి మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు టీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు యత్నించారు. అది కుదరకపోవడంతో అనంతరం దారిలో ఉన్న బీఎస్ఎన్ఎల్ కార్యాలయాన్ని ధ్వంసం చేయడానికి యత్నించారు. బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. అక్కడి కుర్చీలను విరగ్గొట్టారు. అక్కడి ప్లెక్సీలను తగులబెట్టారు. అనంతరం రైల్వేస్టేషన్ ముందు టీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు టైర్లు కాల్చి ఆందోళనకు దిగారు. ఆందోళనకారులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో అగ్నిపథ్ ఆందోళనలో మృతి చెందిన రాకేష్ అంతిమయాత్ర ఉద్రిక్తంగా మారింది. వరంగల్‌లో అంతిమయాత్ర జరుగుతున్న సమయంలో పోచం మైదాన్ కూడలిలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంపై ఆందోళనకారులు దాడి చేశారు. నల్లజెండాలతో ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. బీఎస్ఎన్ఎల్ కార్యాలయం బోర్డుకి నిప్పు పెట్టారు. పోచం మైదాన్ కూడలి మీదుగా రాకేష్ అంతిమ యాత్ర సాగింది.




## అగ్ని వీరులకు రక్షణ శాఖలో ఉద్యోగాలు


2వ


పదిశాతం రిజర్వేషన్లు కల్పిస్తాం: రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ, జూన్ 18 (అక్షర వెలుగు):** నాలుగేళ్ల స్వల్ప కాలం కోసం యువతను త్రివిధ దళాల్లోకి భర్తీ చేసుకునేందుకు ఉద్దేశించిన 'అగ్నిపథ్' స్కీమ్ పై దుమారం రేగుతున్న నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ స్పందించారు. 'అగ్నిపథ్' స్కీమ్ ద్వారా నియమితులయ్యే వారిని అగ్నివీర్లు అని పిలుస్తారు. అర్హులైన అగ్నివీర్లకు రక్షణ శాఖ

## మహిళలు పురోగమిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం

మహిళల సంక్షేమం కోసం అన్ని రంగాల్లో విధానాలు

గుజరాత్ పర్యటనలో ప్రధాని మోడీ


2వ

**గాంధీనగర్, జూన్ 18 (అక్షర వెలుగు):** భారత్ అభివృద్ధి చెందాలంటే మహిళలకు సాధికారత కల్పించడం అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లో రూ.21 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. మహిళల సంక్షేమం కోసం అన్ని రంగాల్లో విధానాలు రూపొందిస్తునట్లు తెలిపారు. ఖఓ ఓక్షఆఎ చిక్షఓఇఔ ఇఓఖక్షచిఇఖీఓఇఔ÷: డబుల్ ఇంజిన్ ప్రభుత్వం గడిచిన ఎనిమిదేళ్లలో మహిళలకు సాధికారత కల్పించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశ అభివృద్ధికి మహిళల సాధికారత అత్యావశ్యకమని ఉద్ఘాటించారు. ఆర్మీ నుంచి గనుల దాకా.. అన్ని రంగాల్లో మహిళల సంక్షేమం కోసం విధానాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఇప్పుడు అన్ని మార్గాలు తెరిచే ఉన్నాయని అన్నారు. గుజరాత్ పర్యటనలో ఉన్న ఆయన వడోదరలో రూ.21వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గిరిజన మహిళలకు

## వరంగల్‌కు వెళ్లకుండా రేవంత్‌ను అడ్డుకున్న పోలీసులు

- రేవంత్ వాహనం కదలకుండా అడ్డుపడ్డ శ్రేణులు
- అరెస్ట్‌తో ఘట్‌కేసర్ వద్ద స్వల్ప ఉద్రిక్తత
- అగ్నిపథ్ పథకం వెంటనే రద్దు చేయాలన్నరేవంత్
- కేంద్రం తీరుతోనే దేశవ్యాప్తగా నిరసనలని వ్యాఖ్య


2వ

**మేడ్చల్, జూన్ 18 (అక్షర వెలుగు):** వరంగల్ వెళుతున్న పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో జిల్లాలోని ఘట్‌కేసర్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరిగిన అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన రాకేష్ కుంటుంబాన్ని పరామర్శించేందుకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి బయలుదేరారు. కాగా ఘట్‌కేసర్‌లో రేవంత్‌రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. టీపీసీసీ చీఫ్ సహా పలువురిని అదుపులోకి తీసుకున్నారు. రేవంత్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న వాహనాన్ని కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, కాంగ్రెస్ నేతల మధ్య తోపులాట చోటు చేసుకుంది. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్లే.. యువకులు బలవుతున్నారని... పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అన్నివిధాలా ఆలోచించి చర్చించి

## సికింద్రాబాద్ అల్లర్లలో కీలక సూత్రధారి గుర్తింపు

సూత్రధారి సుబ్బారవు అరెస్ట్


2వ

**హైదరాబాద్, జూన్ 18 (అక్షర వెలుగు):** సికింద్రాబాద్ స్టేషన్?లో శుక్రవారం జరిగిన విధ్వంసానికి కీలక సూత్రధారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాయి డిఫెన్స్ అకాడమి ఓనర్ ఆవుల సుబ్బారావును ఖమ్మం జిల్లాలో అదుపులోకి తీసుకున్నారు. నిరసనల వెనుక సుబ్బారావు హస్తం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హకీంపేట్ ఆర్మీ సోల్జర్స్ పేరుతో వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసి హింసను ప్రేరేపించినట్లు విచారణలో తేలింది. ఏపీ, తెలంగాణల్లో 9 డిఫెన్స్ కోచింగ్ సెంటర్లు నడుపుతున్న ఆవుల సుబ్బారావు గురువారం

## ఆర్మీని ప్రైవేట్ పరం చేసే కుట్ర

- యువతకు ఉద్యోగాలను దూరం చేసే యత్నాలు
- అగ్నిపథ్ పథకంపై మండిపడ్డ మంత్రి హరీష్


2వ

**నిజామాబాద్, జూన్ 18 (అక్షర వెలుగు):** అగ్నిపథ్ పథకంపై కేంద్రం వైఖరిని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు తప్పుబట్టారు. కేంద్రం తీసుకున్న అసంబద్ధ నిర్ణయం కారణంగా దేశం అట్టుడుకోందని, బీజేపీ ప్రతి ప్రతి ఒక్కరి ఉసురుపోసుకుంటోందని హరీష్ రావు మండిపడ్డారు. మోడీ సర్కారు ఆర్మీ ఉద్యోగాలను సైతం యువతకు దూరం చేసే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వేల్పూర్ మండలం మోతెలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడిన ఆయన. అగ్నిపథ్ స్కీం యువతకు అర్థం కాలేదని కేంద్రం అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అగ్నిపథ్ పేరుతో కేంద్రం ఆర్మీని

## గాయకులమంతా ఏకమై పోరాడుతాం

కేసీఆర్ పై ప్రజా గాయకుడు గద్దర్ విమర్శలు



**కరీంనగర్, జూన్ 18 (అక్షర వెలుగు):** సీఎం కేసీఆర్ పై ప్రజా గాయకుడు గద్దర్ తనదైన శైలిలో విమర్శనాస్త్రాలు సంధించారు. అధికారంలోకి వచ్చేదాకా తనది ఉద్యమపథం అని చెప్పుకున్న కేసీఆర్.. అధికార పీఠం ఎక్కిన మరుక్షణమే 'ఫక్తు రాజకీయం' చేస్తానని ప్రకటించారని గుర్తుచేశారు. దీన్నిబట్టి కేసీఆర్

2వ

## తమిళనాడుకు పాకిన అగ్నిపథ్

వార్ మెమోరియల్ వద్ద యువత నిరసన


2వ

**చెన్నై, జూన్ 18 (అక్షర వెలుగు):** సైనిక నియామకాల కోసం అగ్నిపథ్ పథకం దేశవ్యాప్తంగా అగ్గిని రాజేసింది. రోజుకో రాష్ట్రంలో తీవ్ర ఆందోళనలకు దారి తీసింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ స్కీంపై అన్ని ప్రాంతాల అభ్యర్థుల నుంచీ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మొన్న బిహార్ లో.. నిన్న సికింద్రాబాద్ లో అలజడులు సృష్టించిన యువత.. నేడు తమిళనాడులోనూ వార్ మెమొరియల్ వద్ద నిరసన చేపట్టారు. నిన్న,

# సంపాదకీయం

## విపక్షాల అనైక్యతేమోడీ బలం !

భారత రాజకీయాల్లో మార్పు వస్తుందని ఆశించిన వారంత భంగపడుతూనే ఉన్నారు. రాజకీయాలు మారాలని కోరుకుంటున్న ప్రజలకు భవిష్యత్ అంధకారంగానే ఉంది. బిజెపితో మార్పు వస్తుందని ఆశించిన వారికి పెద్దగా ఆశ కనిపించడం లేదు. మోడీ ద్వయం తమ దోవలో తాము పర్యటిస్తున్నారు. విపక్షాల్లో అంతకు మించిన నైరాశ్యం కనిపిస్తోంది. ఏ ఒక్క పార్టీ కూడా ప్రజల్లో బలంగా తమ వాణిని వినిపించే శక్తి లేకుండా పోతోంది. రాష్ట్రపతి ఎన్నికలనే తీసుకుంటే ఉమ్మడిగా ఓ సమర్థుడైన నేతను దేశ ప్రజల ముందు ఉంచలేకపోయారు. మమతా బెనర్జీ నిర్వహించిన అఖిలపక్ష భేటీకి పలు పార్టీలు దుమ్మాకొట్టాయి. ఇక్కడే వారిలో ఐక్యత లేదని తేలిపోయింది. అలాగే ఇన్నేళ్లుగా రాజకీయం చేస్తున్నా..వారికి ఒక్కడంటే ఒక్క మంచి నేత రాష్ట్రపతి అభ్యర్థిత్వం కోసంకనిపించక పోవడం ఆశ్చర్యంగా ఉంది. ఎన్‌డిఎకు వ్యతిరేకంగా ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టినా ఎలాంటి లాభం ఉండదు. కానీ ధీటైన అభ్యర్థిని, ప్రజలు ఆమోదించే వ్యక్తిని రాష్ట్రపతిగా ప్రతిపాదించడానికి వారికి 130 కోట్లలో ఒక్కరు కూడా కానరాలేదు. దీంతో వీరిలో ఐక్యత లేదని అటు ప్రజలకు..ఇటు ప్రధాని మోడీకి తెలిసింది. ప్రత్యామ్నాయ రాజకీయాలంటూ బయలుదేరిన వారు మోడీని ఢీకొనే సత్తాను ప్రదర్శించలేక పోతున్నారు. కలసి నడుద్దామన్న ఆకాంక్ష కానరావడం లేదు. దేశ రాజకీయాల్లో విపక్షాలు ఇంతగా డీలా పడ్డ ఘటనలు గతంలో లేవు. ఎందుకంటే అన్ని ప్రాంతీయ పార్టీల నేతలు అవినీతిలో కూరుకుని పోయారు. రాజకీయాల్లో ఎవరు అక్రమాలకు పాల్పడ్డా వారిపై చర్యలు తీసుకోవాల్సిందే. కాని ఆ చర్యలు వేగంగా, న్యాయసమ్మతంగా, చట్టప్రకారం జరగాలి. పార్టీలతో సంబంధం లేకుండా రాజకీయ అవినీతిని దును మాడాల్సిన అవసరం ఉంది. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బును వృధా చేస్తున్న వారిని, అధికారాన్ని అడ్డం పెట్టుకుని అవినీతికి పాల్పడుతున్న పార్టీలను, పాలకులకు కఠినంగా శిక్షలు పడాల్సిందే. అయితే ఇప్పటి వరకూ దేశంలో ఏ రాజకీయ నాయకుడిపై ఉన్న ఆరోపణలపైనా వేగంగా విచారణ జరిగి శిక్షపడిన దాఖలాలు లేవు. ఈ క్రమంలో నిబద్ద రాజకీయాలు చేయడంలో ప్రాంతీయపార్టీలు పూర్తిగా విఫలం అయ్యాయి. భారతీయ జనతా పార్టీని ఎదుర్కొనడం ఎలా అన్నదే దేశంలో కాంగ్రెస్‌తో సహా అన్ని రాజకీయ పార్టీలసమస్యగా మారింది. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రత్యర్థులపై అన్ని ఆయుధాలను ప్రయోగిస్తోంది. ప్రత్యర్థులను బలహీన పరిచేందుకు వీలైన అన్ని శక్తియుక్తులను ప్రయోగిస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈడీ విచారణలో పాల్గొన్నారు. కొవిడ్ నుంచి కోలుకున్న తర్వాత సోనియాగాంధీ కూడా ఈ విచారణలో పాల్గొనాల్సి వస్తుంది. దేశంలో ప్రతిపక్షాలకు చెందిన ప్రతి ముఖ్య నాయకుడూ ఆత్మరక్షణలో ఉన్నారనడానికి ఇది నిదర్శనం. కాంగ్రెస్‌లో రాజకీయంగా కొంత కదలిక వస్తున్న నేపథ్యంలో కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ కేసులు పెట్టారని, రాజకీయంగా, ఆర్థికంగా తమను బలహీనం చేసేందుకే ఈ చర్యలు ప్రారంభించారని ఆ పార్టీ నేతలు ఆందోళనలకు సైతం దిగారు. ఢిల్లీలో ఇడి విచారణకు హాజరైన రాముల్‌కు మద్దతుగా ర్యాలీలు తీసారు. అన్ని రాష్ట్రాల్లో ఆందోళన లు చేశారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తమపై కేసులు పెట్టారన్న పేరుతో కాంగ్రెస్ రాజకీయ హడావిడి చేయడం ఆశ్యర్యంగా ఉంది. నిజానికి గతంలో కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసినప్పుడు ఎప్పుడూ పార్టీ బలసమీకరణ చేయలేదు. ఇప్పుడు రాహుల్ గాంధీ ఈడీ కేసు విచారణకు వెళ్లాల్సి వస్తే మాత్రం ముఖ్యమంత్రులు, ఎంపీలు, వర్కింగ్ కమిటీ సభ్యులతో సహా వేలాది మందిని ఢిల్లీ వీధుల్లో సమీకరించారు. ఈడీ ఆఫీసు ముందు ధర్నాకు దిగారు. నిజానికి కాంగ్రెస్ సైతం గతంలో న్యాయవ్యవస్థతో చెలగాట మాడింది. ఈ వాస్తవం తెలిసినందువల్లే కేంద్రంలోని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం అదే గేమ్‌ను ఆడుతోంది. ఇడి దాడులతో ఇప్పుడు ప్రతిపక్షాల ఉనికికే ప్రమాదం ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కారణంగానే ఇప్పుడు ప్రతిపక్షాలు కలిసికట్టుగా బిజెపిని ఎదుర్కోవడానికి సిద్ధపడుతున్నాయి. కలిసికట్టుగా లేకపోతే తాము ఏకాకి అవుతామని, అప్పుడు మోదీ తమను అంతమొంది స్తారని వాటికి తెలుసు. అందుకే రాజకీయ కార్యాచరణ పేరుతో అవి ఏకం అయ్యేందుకు ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్రపతి ఎన్నికలు ఇప్పుడు వాటికొక అవకాశాన్ని కల్పించినా దీనిని సద్వినియోగం చేసుకోలేక పోతున్నాయి. ఊష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి ఎన్డీఏ వద్ద బలం 49 శాతం మాత్రమే ఉన్నది. ఎన్డీఏ యేతర పక్షాల బలం 51 శాతం మేరకు ఉన్నది. కాని బిజూ జనతాదళ్, వైసీపీ, చిన్నా చితక పార్టీలు మద్దతునిస్తే బిజెపికి మరో ఏడు శాతం బలం చేకూరుతుంది. అందువల్ల 56 శాతం పైగా ఓట్లతో బిజెపి అభ్యర్థి అవలీలగా గెలిచే అవకాశాలున్నాయి. ఇతర పార్టీలను ఆకర్షించి తమ వైపుకు తిప్పుకోవడంలో మోదీ సిద్ధహస్తులు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి స్వతంత్రులు, చిన్నా చితక పార్టీలనే కాదు, కాంగ్రెస్ సభ్యులను కూడా తమ వైపుకు తిప్పుకోగలిగింది. అందువల్ల మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటకల్లో బిజెపి అదనపు సభ్యులను గెలిపించు కోగలిగింది. ఇదే రణతంత్రాన్ని బిజెపి రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రయోగిస్తుందనడంలో సందేహం లేదు. అయినప్పటికీ తమ బలాన్ని సమీకరించుకుని భావి కార్యాచరణ వైపు మొగ్గేందుకు రాష్ట్రపతి ఎన్నికలు తోడ్పడతాయని ప్రతిపక్షాలు భావించినా..బలంగా పనిచేయలేక పోయాయి. పరిస్తితి చూస్తుంటే దేశంలో బిజెపికి వ్యతిరేకంగా ఇవాళ ఏ ఒక్క పార్టీ బలపడే అవకాశాలు కానరావడం లేదు. ఉమ్మడి కార్యాచరణ ద్వారానే బిజెపిని వివిధ పార్టీలు ఎదుర్కోగలవు. బిజెపిని ఎదుర్కోగల బలమైన పార్టీ లేనందువల్లే ప్రాంతీయ పార్టీలు ఐక్యం కాలేకపోతున్నాయి. కేసిఆర్ లాంటి నేతలు కూడా వివిధ రాష్ట్రాల్లో తిరిగినా లాభం కనిపించడం లేదు. దీనికితోడు ఎవరికి వారు తామే మోడీకి ప్రత్యామ్నాయనమి అతిగా ఊహించుకుంటున్నారు. తామంతా సచ్ఛీలురమని అనుకుంటున్నారు. ఇడి కేసులు వస్తే అంతా తోక జాడించే రాకలు తప్ప మరోటి కావు. వీరు తమరాష్ట్రాల్లో ఉన్న వ్యతిరేకతను గుర్తించడం లేదు. అంతా ఫీల్‌గుడ్వ్యామోహరంతో జాతీయరాకీయాలు నడపాలని అనుకుంటున్నా ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చు.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# తమిళనాడుకు పాకిన అగ్నిపథ్

(మొదటి పేజి తరువాయి) మొన్న ఆందోళనకారులు సృష్టించిన అలజడులతో పలు రైళ్లు బూడిదయ్యాయి. బస్సులు ధ్వంసమయ్యాయి. మెట్రో స్టేషన్లు మూతపడ్డాయి. కొందరికి గాయాలయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా.. మరొకరికి మృతి చెందారు. ఇప్పుడు ఈ నిరసన సెగలు తమిళనాడునూ వ్యాపించాయి. అక్కడా అభ్యర్థులు రోడ్లపైకి వచ్చి.. నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. రహదారుల మీదే కసరత్తులు చేస్తూ.. అగ్నిపథ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఆందోళన చేస్తున్న కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇలాగే కొనసాగితే.. అగ్నిపథ్ మంటలు రోజుకో రాష్ట్రానికి పాకి... దేశం అల్లకల్లోలం అవుతుందేమోనని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పరిధిలోని ఉద్యోగాలలో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించారు. ఈ రిజర్వేషన్లు

# అగ్ని వీరులకు రక్షణ శాఖలో ఉద్యోగాలు

(మొదటి పేజి తరువాయి) ఇండియన్ కోస్ట్ గార్డ్, డిఫెన్స్ సివిలియన్ పోస్టులు, 16 రక్షణ రంగ సంస్థల్లో అమలవుతాయని వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా నియామక పక్రియకు సంబంధించిన నిబంధనలను సవరించి ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. వయోపరిమితికి సంబంధించి సముచితమైన సడలింపులు కూడా కల్పిస్తామని రాజ్?నాథ్ సింగ్ చెప్పారు. అగ్నిపథ్ పై త్రివిధ దళాల ఉన్నతాధికారు లతో శనివారం ఉదయం సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన అనంతరం ఈమేరకు రాజ్ నాథ్ ప్రకటన చేశారు. కాగా, అగ్నిపథ్ ఆందోళనలను చల్లార్చేందుకే కేంద్రం దిద్దుబాటు చర్యలు చేపట్టిందని పరిశీలకులు అంటున్నారు. ఇక పారా మిలటరీ బలగాలలోనూ 10 శాతం రిజర్వేషన్లు

# దిశలేని పథకం అగ్నిపథ్

(మొదటి పేజి తరువాయి) కొనసాగిస్తామని సోనియా అన్నారు. కేంద్ర కొత్తగా ప్రవేశపెట్టిన మిలటరీ రిక్రూట్‌మెంట్ స్కీమ్‌పై నిరసనలు పెల్లుబుకుతున్న నేపథ్యంలో పౌరులంతా శాంతియుతంగా వ్యవహరించాలంటూ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారంనాడు ఒక ప్రకటన విడుదల చేశారు. మీ వాణిని పట్టించుకోకుండా ప్రభుత్వం పూర్తిగా దిశానిర్దేశర లేని కొత్త పథకాన్ని ప్రకటించడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నాను. అహింసా పద్ధతిలో అందరూ శాంతియుతంగా నిరసనలు తెలపాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మీతోనే ఉంటుందని సోనియాగాంధీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. యువతతో పాటు, పలువురు మాజీ సైనికులు, రక్షణ నిపుణులు కూడా అగ్నిపథ్ పథకాన్ని ప్రశ్నిస్తున్నారని, యువతకు తమ పార్టీ అండగా ఉంటుందని సోనియాగాంధీ అన్నారు. ఆర్మీలో లక్షలాది ఉద్యోగాల ఖాళీలు ఉన్నప్పటికీ రిక్రూట్‌మెంట్ల విషయంలో మూడేళ్లుగా జరుగుతున్న జాప్యంపై యువత మనోవేదనను తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ఎయిర్‌ఫోర్స్‌లో ప్రవేశానికి టెస్ట్‌లు రాసి ఫలితాలు, నియామకాల కోసం యువత ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ పూర్తి శక్తిసామర్థ్యాలతో యువతకు అండగా నిలుస్తుందని, వారి ప్రయోజనాల కోసం, స్కీమ్ ఉపసంహరణ కోసం బాసటగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.


# ఆర్మీని ప్రైవేట్ పరం చేసే కుట్ర

(మొదటి పేజి తరువాయి) ప్రైవేటుపరం చేసి.. సైనిక ఉద్యోగాలను కాంట్రాక్టు జాబ్ లుగా మార్చే కుట్ర చేస్తోందని హరీష్ రావు ఆరోపించారు. కేంద్రాన్ని ప్రశ్నించేందుకు వెళ్లిన పిల్లలను కాల్చిచంపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సికింద్రాబాద్ లో విధ్వంసంవెనుక టీఆర్ఎస్ పార్టీ ఉందన్న బండి సంజయ్ ఆరోపణలపై హరీష్ స్పందించారు. సికింద్రాబాద్ లో దాడులు టీఆర్ఎస్ చేయిస్తే.. యూపీ, బీహార్ లో జరిగిన ఆందోళనల వెనుక యోగి, నితీష్ కుమార్ ఉన్నారా అని ప్రశ్నించారు. అగ్నిపథ్ వద్దన్న యువకులను కాల్చి చంపుతున్నారని మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆర్మీ ఉద్యోగాలకు కేంద్ర మంగళం పాడుతున్నదని ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో రూ.37 కోట్ల వ్యయంతో చేపట్టిన వంద పడకల దవాఖాన నిర్మాణానికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి హరీశ్ మాట్లాడుతూ.. ఆర్మీని ప్రైవేట్‌పరం చేసే కుట్ర జరుగుతు న్నదని ఆరోపించారు. కేంద్రం నిర్ణయంతో దేశంలో అగ్ని రాజుకుందని చెప్పారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దాడుల వెనక ఇక్కడ టీఆర్ఎస్ హస్తం ఉంటే మరి ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న అల్లర్ల వెనుక ఎవరున్నారని ప్రశ్నించారు. యువకుల బాధ కేంద్రానికి అర్థంకావడం లేదని విమర్శించారు. బీజేపీ నేతలు బండి సంజయ్, డీకే అరుణ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ మాటలు తీయగా, చేతలు చేదుగా ఉన్నాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీ ప్రజావ్యతిరేక నిర్ణయాలతో ప్రతి ఒక్కరి ఉసురు పోసుకుంటున్నది చెప్పారు.

## మహిళలు పురోగమిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం

(మొదటి పేజి తరువాయి) పోషకాహారం అందించే కార్యక్రమాన్ని సైతం ప్రారంభించారు. అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తున్న మోదీ'21వ శతాబ్దంలో భారత్ అభివృద్ధి చెందాలంటే మహిళలకు సాధికారత కల్పించడం అవసరం. ఇందుకోసమే ప్రభుత్వం విధానాలు రూపొందించింది. మహిళలు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకునేందుకు అన్ని అడ్డంకులను తొలగించింది' అని మోదీ వివరించారు.

## గాయకులమంతా ఏకమై పోరాడుతాం



(మొదటి పేజి తరువాయి) ఇక ఉద్యమకారుడు కాదని తేలిపోయిందన్నారు. ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన తెలంగాణలో కేవలం టోపీలు మారాయే తప్ప.. రాజకీయ రూపు ఏ మాత్రం మారలేదని అభిప్రాయపడ్డారు. ' ఇది పాటల యుగం.. ప్రతి ప్లలెకు తిరుగుతాం. ఈ రెండు సంవత్సరాలు ఇదే పని. ప్రజా గాయకులం అందరం ఏకమై ఈ రాష్ట్రానికి పాలకులను నిర్ణయిస్తం' అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, కరీంనగర్ జిల్లా వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన గాయకురాలు ఉట్ల స్వర్ణ తల్లి శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. వారి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించిన ప్రజా గాయకుడు గద్దర్ పై వ్యాఖ్యలు చేశారు.

## సికింద్రాబాద్ అల్లర్లలో కీలక సూత్రధారి గుర్తింపు

(మొదటి పేజి తరువాయి) రాత్రే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇదిలా ఉంటే ప్రైవేటు అకాడమీల సహకారంతోనే విద్యార్థులు విధ్వంసానికి పాల్పడినట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్ అల్లర్లలో మొత్తం 10 డిఫెన్స్ అకాడమీల్లో శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు పాల్గొన్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే సికింద్రాబాద్ అల్లర్లకు సంబంధించి పోలీసులు ఇప్పటి వరకు 22 మందిని అరెస్ట్ చేశారు. నరసారావు పేట నుంచి వచ్చిన అభ్యర్థులే తొలుత దాడికి దిగినట్లు పోలీసులు వెల్లడించారు. నిరసనలో ఎక్కువ మంది సాయి డిఫెన్స్ అకాడమీ విద్యార్థులే ఉన్నారని, గుంటూరుతో పాటు మంచిర్యాల, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నుంచి కూడా ఆందోళనకారులు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. గుంటూరు నుంచి హైదరాబాద్ వచ్చిన ట్రెయిన్ లో సాయి అకాడమీకి చెందిన 450 మంది వచ్చినట్లు దర్యాప్తులో తేలింది.

# వరంగల్‌కు వెళ్లకుండా రేవంత్‌ను అడ్డుకున్న పోలీసులు

తీసుకురావాల్సిన అగ్నిపథ్ సర్వీసును... కేంద్రం హడావిడిగా తీసుకొచ్చిందని అన్నారు. సైనికులను

(మొదటి పేజి తరువాయి) నాలుగేళ్ల తాత్కాలిక ప్రాతిపదికన నియమించడం దారుణమన్న రేవంత్‌రెడ్డి... కేంద్ర సర్కార్ అగ్నిపథ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సైన్యంలో చేరికలను ఔట్ సోర్సింగ్ ద్వారా చేపట్టడాన్ని దేశ యువత తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. అందులో భాగమే సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరిగిన ఘటన అని చెప్పారు. అగ్నిపథ్‌పై దేశంలో జరుగుతున్న పరిణామాలు చాలా బాధాకరమన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని.. సైనికులు దేశ రక్షణ అనే గొప్ప సందేశాన్ని కాంగ్రెస్ ఇచ్చిందని రేవంత్ గుర్తు చేశారు. పార్లమెంట్‌లో చర్చించిన తర్వాత చేయాల్సిన చట్టాలను.. చట్టాలు చేసిన తర్వాత పార్లమెంట్‌లోకి తీసుకొస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే దేహదారుఢ్య పరీక్షలు పూర్తి చేసుకొని.. పరీక్షలకు సిద్ధమైన యువకుల పట్ల మోదీ ప్రభుత్వం నిరంకుశత్వ వైఖరితో వ్యవహరిస్తోందని ఆరోపించారు.సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరిగిన ఘర్షణలో ఒకరు చనిపోవడంతో పాటు ఐదుగురికి గాయాలయ్యాయని.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బాధితులను పరామర్శించకుండా అమిత్‌షా దగ్గరకు వెళ్లారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే సికింద్రాబాద్ స్టేషన్‌లో అల్లర్లు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో.. కాంగ్రెస్ పిలుపునిస్తే తెరాస, ఎంఐఎం దాడి చేశాయా? అని నిలదీశారు. ఇది రాజకీయాలు మాట్లాడే సందర్భమా అని ప్రశ్నించారు. వారణాసిలో కూడా దాడులు జరిగాయని.. అక్కడ కూడా తెలంగాణ కాంగ్రెస్ చేయించిందా అని ఎద్దేవా చేశారు. అగ్నిపథ్ పథకం వల్ల సైన్యంలో చేరిన యువకులకు 4 సంవత్సరాల తర్వాత ఎలాంటి సంబంధం లేకుండా బయటకు పంపించే పథకం అన్నారు. ఇప్పటికే దేహదారుఢ్య పరీక్షలు పూర్తి చేసుకొని..పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువకులపై మోడీ ప్రభుత్వం నిరంకుశత్వం చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన చర్యలే సికింద్రాబాద్ లో జరిగిందన్నారు. కాంగ్రెస్ హింసకు వ్యతిరేకం అన్నారు. పోలీస్ కాల్పుల్లో వరంగల్ కు చెందిన యువకుడు చనిపోయాడని.. ప్రభుత్వ విధానాల వల్ల వేలాది మంది యువకులు నిరసన తెలిపారన్నారు. ముందుగా లాఠీచార్జి చేయడం వల్ల అక్కడ హింస జరిగిందని.. సంయమనం కోల్పోయి రైల్వే ఫోర్స్ కాల్పులు జరిపిందని చెప్పారు. యువకుడు మరణించడంతో పాటు ఐదు గురికి గాయాలయ్యాయని తెలిపారు. కోటి రూపాయలు ఇచ్చి పరమర్శించాల్సిన కిషన్ రెడ్డి, అమిత్ షా దగ్గరికి వెళ్లరని చెప్పారు. ట్విట్టర్ పిట్ట ట్విట్టర్ లో ఏదో వాగితే దానికి మాట్లాడుతుండని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు ఇవ్వడం లేదు..ఇద్దరు దోషులే అన్నారు. పార్లమెంట్ వేదికగా ఎందుకు నిలదీయలేదన్న రేవంత్ రెడ్డి.. తక్షణమే అగ్నిపథ్ విధానం ఉపసంహరించుకోవాలన్నారు. ప్రధాని పార్లమెంట్ నియోజకవర్గం వారణాసిలోనూ బస్సుల అద్దాలు పగిలయి, రైళ్లు తగులబెట్టారని.. వేలాదిమంది యువకులు నిరసనలో పాల్గొన్నారని చెప్పారు. బాధ్యత కలిగిన కిషన్ రెడ్డి ఎం మట్లాడుతున్నారన్న రేవంత్ రెడ్డి.. వాళ్ళ అధ్యక్షుడి నాలెడ్జ్ అంతే అన్నారు. కాంగ్రెసు పిలుపునిస్తే టీఆరెస్,ఎంఐఎం దాడి చేశారా..? ఇది రాజకీయాలు మాట్లాడే సందర్భమా.. రాష్ట్రంలో తక్షణమే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారు.

# బాసర విద్యార్థులు ఆందోళన విరమించాలి

**సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నాం ● మంత్రి సబిత ఇంద్రారెడ్డి వినతి**



**హైదరాబాద్, జూన్ 18 (అక్షర వెలుగు):** బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఆందోళన విరమించాలని మంత్రి సబిత ఇంద్రారెడ్డి కోరారు. శనివారం ఆమె మీడియాతో మాట్‌ఆడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించే చర్యలు ప్రారంభిస్తామని తెలిపారు. యూనివర్సిటీ సమస్యలు తక్కువ చేయడం తన ఉద్దేశం కాదని, ఏ వర్సిటీలో లేని విధంగా బాసరలో స్టూడెంట్ ఆర్గనైజేషన్ కమిటీ ఉందని, ఈ కమిటీ, యూనివర్సిటీ కమిటీ చర్చించుకుని పరిష్కరించుకోవాలని కోరారు. కరోనా వల్ల రెండేళ్ల సమస్యలు పరిష్కరించడంలో జాప్యమయిందని పేర్కొన్నారు. అత్యున్నత సంస్థ ప్రతిష్టకు భంగం కలగవద్దని సబిత ఇంద్రారెడ్డి సూచించారు. బాసర రాజీవ్‌గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయం విద్యార్థులు వెనక్కి తగ్గడం లేదు. వర్సిటీలో సమస్యలు పరిష్కరించాల్సిందేనంటూ ఆందోళన నిర్వహిస్తున్నారు. అధికారులు నచ్చజెప్పినా.. దారికి తెచ్చుకునేందుకు విద్యుత్తు, మంచినీటి సరఫరా బంద్ చేసినా ఫలితం లేకపోయింది. విద్యార్థులు మరింత పట్టుదలతో ఆందోళన నిర్వహించడంతో ఆ సౌకర్యాలను అధికారులు పునరుద్ధరించక తప్పలేదు. వర్సిటీలో రెగ్యులర్ వీసీ నియామకమే తమ ప్రధాన డిమాండ్ అంటూ ఆందోళన కొనసాగించారు. యూనివర్సిటీకి ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి తమ సమస్యలు విని.. పరిష్కరించేంత వరకు ఆందోళన విరమించేది లేదని విద్యార్థులు స్పష్టం చేశారు. కాగా.. వర్సిటీ పరిసరాలతో పాటు బాసరలో భారీగా పోలీసులను మోహరించారు

# ప్రధాని మోడీ వెంటనే దిగిపోవాలి

**రాకేశ్ మృతదేహానికి మంత్రి ఎర్రబెల్లి నివాళి**

**వరంగల్, జూన్ 18 (అక్షర వెలుగు):** ప్రధాని మోదీ ప్రజలకు క్షమాపణలు చెప్పి పదవి నుంచి దిగిపోవాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. అగ్నిపథ్ విధానం తీసుకొచ్చి దేశరక్షణతో ఆటలాడుకుం టున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైన్యంలో ఔట్‌సోర్సింగ్ విధానం తీసుకురావడం దారుణమని విమర్శించారు. సైనికులను చంపి భావోద్వేగాలతో గెలవాలని మోదీ చూస్తున్నారని ఆరోపించారు. మోదీ విధానాలతో దేశం ఇప్పటికే నాశనమైపోయిందని చెప్పారు. ఎంజీఎం దవాఖాన వద్ద రాకేశ్ మృతదేహాని మంత్రి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మోదీ రైతులకు క్షమాపణలు చెప్పినట్లే యవతకూ చెప్పాలన్నారు. అగ్నిపథ్ ఆందోళనల్లో రాకేశ్ మృతిచెందడం చాలా బాధాకరమని వెల్లడించారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.ప్రతిరంగాన్ని ప్రైవేటీకరించి, అమ్మేస్తున్నారని వెల్లడించారు. అనేక ప్రజావ్యతిరేక విధానాలతో రైతులకు తీవ్ర నష్టం చేశారని విమర్శించారు. బీజేపీ నేతలు రెచ్చగొట్టేలా మాట్లాడితే తరిమికొడుతామని హెచ్చరించారు. అగ్నిపథ్‌ను రద్దు చేసేవరకు పోరాడుతామని చెప్పారు.

# యువత ఆందోళనలు అర్థం చేసుకోండి

**రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదు: గంగుల**



**కరీంనగర్, జూన్ 18 (అక్షర వెలుగు):** అగ్నిపథ్‌పై దేశ యువతలో ఉన్న వ్యతిరేకతను అర్థం చేసుకోకుండా ఇంకా రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సికింద్రాబాద్‌లో జరిగిన అల్లర్లపై బండి సంజయ్ మూర్ఖంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అగ్నిపత్ విషయంలో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న నిరసనలు అక్కడి ప్రభుత్వాలు చేపడుతున్నాయా అని బండి సంజయ్‌ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాలపై అబద్ధపు మాటలు మాట్లాడవద్దని సూచించారు. రాష్ట్రంలో సోమవారం నాటికి ధాన్యం కొనుగోలు పూర్తి అవుతుందని మంత్రి తెలిపారు. రైతులందరికీ సోమవారం నాటికి డబ్బులను చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం మారుమూల ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతోందని అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం సాగుతోందన్నారు. అభివృద్ధి పథంలో మారుమూల ప్రాంతం ముందుండాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో అందరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు మంజూరు చేస్తూ అన్ని గ్రామాలకు రోడ్ల సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు.

# సాధారణస్థితికి చేరుకున్న సికింద్రాబాద్

**ప్రయాణికుల రాకతో మళ్లీ రద్దీ**




**హైదరాబాద్, జూన్ 18 (అక్షర వెలుగు):** శుక్రవారం ఆర్మీ అభ్యర్థుల ఆందోళనతో అట్టుడికిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మళ్లీ యధాతథ స్థితికి చేరుకుంది. ప్రస్తుతం ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడుతోంది. జీఆర్పీ, ఆర్పీఎఫ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, సీఆర్పీఎఫ్, టాస్క్ ఫోర్స్ పహారా మధ్య రైళ్ల రాకపోకలు కొనసాగుతున్నాయి. ప్యాసింజర్ల టికెట్లు, ఎలాట్ ఫాం టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ప్రయాణికులను లోపలకు అనుమతిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రైల్వేస్టేషన్ లోపల, బయట పోలీసులు పెద్దఎత్తున మొహరించారు. ఆందోళనకారుల విధ్వంసంలో దాదాపు రూ.30 కోట్ల ఆస్తి నష్టం జరిగినట్లు రైల్వే శాఖ అంచనా వేసింది. సాయంత్రానికి పూర్తి స్థాయి నివేదిక వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఎలాట్ ఫాంలు, ట్రాక్?లపై నిరసనకారులు వేసిన చెత్తా చెదారాన్ని శుభ్రం చేస్తున్నారు.ఆందోళనల్లో దాదాపు 350 వరకు ఫ్యాన్లు, వందల సంఖ్యలో లైట్లు పగిలిపోగా.. వాటి స్థానంలో కొత్తవి అమర్చుతున్నారు.

# ఎన్‌ఎస్‌యూఐ నేత బల్మూరి వెంకట్ అరెస్ట్



**హైదరాబాద్, జూన్ 18 (అక్షర వెలుగు):** జూబ్లీహిల్స్‌లో ఎన్‌ఎస్‌యూఐ నేత బల్మూరి వెంకట్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే జగ్గారెడ్డిని కలిసేందుకు జూబ్లీహిల్స్‌కు బల్మూరి వెంకట్ వచ్చారు. జగ్గారెడ్డిని కలవడానికి మాత్రమే వచ్చానని, ఎలాంటి కార్యక్రమం చేయడానికి రాలేదని పోలీసులకు వెంకట్ ఎంత చెప్పినా వినకుండా అరెస్ట్ చేశారు. వెంకట్‌ను అరెస్ట్ చేయకుండా ఆపడానికి జగ్గారెడ్డి ప్రయత్నించారు. బల్మూరి వెంకట్‌ను గోల్కొండ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. పోలీసుల తీరుపై జగ్గారెడ్డి, వెంకట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంకట్ కోసం జగ్గారెడ్డి గోల్కొండ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు

# ఆత్మ విశ్వాసమే ఉద్యోగ సాధనకు తొలి మెట్టు




మీ భవిష్యత్తుకు మీరే మార్గ నిర్దేశకులు

ఏకాగ్రతతో చదివి సిలబస్ ను ఆకళింపు చేసుకోవాలి

ప్రభుత్వ కొలువు సాధించి బంగారు తెలంగాణ నిర్మాణంలో పాలు పంచుకోవాలి

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషనర్

సి పార్థసారథి

**కరీంనగర్, జూన్ 18 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్రం జారీ చేసిన జిల్లా,జోనల్, మల్టీ జోనల్ స్థాయి ఉద్యోగాలను సాధించాలంటే నిరుద్యోగ యువత ఆత్మ విశ్వాసాన్ని కలిగి ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి .పార్థ సారథి తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ ఆద్వర్యం లో నిర్వహించిన గ్రూప్ 1, ఎస్సై తదితర పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు కు అయన ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగ నియామక అవకాశాలను అంది పుచ్చుకోవాలని, ప్రణాళికాబద్ధంగా చదివితే ఉద్యోగాన్ని సాధించవచ్చని తెలిపారు. కలలు కనడం తో పాటు వాటిని సాకారం చేసుకోవాలని అందుకు సరైన సమయ పాలన పాటిస్తూ సిలబస్ కు అనుగుణం గా ప్రిపేర్ కావాలని సూచించారు. పాత ప్రశ్న పత్రాలను విశ్లేషించుకోవాలని,పరీక్ష లో ప్రతీ ప్రశ్న, ప్రతీ మార్కు కీలకమేనని కావున ఏకాగ్రత తో, స్థిరత్వం తో ,విషయ పరిజ్ఞానాన్ని సమకూర్చుకుంటూ ప్రిపేర్ కావాలని సూచించారు. తాను కూడా గ్రామీణ మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చానని, విద్యార్థులు ఆత్మ న్యూనత భావానికి లోను కాకుండా ఉద్యోగం సాధిస్తాననే నమ్మకంతో ప్రిపరేషన్ కొనసాగించాలని ఉద్యోగార్థులకు మార్గదర్శనం చేశారు. వేదిక పై నుండి దిగి అభ్యర్థుల మధ్యకు వచ్చి తనదైన శైలిలో కీలక సూచనలు చేస్తూ వారిలో స్ఫూర్తిని పెంపొందింప జేశారు. ఉద్యోగ సాధనకై పాటించాల్సిన పద్ధతులు, సన్నద్ధత తీరు గురించి అన్ని అంశాలను మేళవిస్తూ ఆకట్టుకునే రీతిలో విడమరచి చెప్పడం అభ్యర్థుల్లో ఆత్మస్థైర్యాన్ని ఇనుమడింపచేసింది. గ్రూప్స్ పరీక్షలు రాసే అభ్యర్థులు నిరాశ నిస్పృహలను దరిచేరనివ్వకుండా తాను ఎలాగైనా సాధిస్తానని గట్టి సంకల్పంతో కష్టపడితే ఆశించిన లక్ష్యం దానంతట అదే వస్తుందని అయన సూచించారు. మొహమాటం, బద్ధకం వంటి దురలవాట్లకు దూరంగా ఉంటూ మానసిక ఒత్తిడి ని జాయిస్తు ముందుకు సాగాలని హితవు పలికారు. ప్రస్తుతం ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతున్న ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. యువత కోరుకున్న కొలువు దక్కించుకొని బంగారు తెలంగాణ నిర్మాణం లో భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. జిల్లాకు అత్యధిక కొలువులు దక్కేలా కృషి చేయాలని సూచించారు. కోచింగ్ తో ఇప్పటికే 50 శాతం విజయం సాధించగలిగారు అని ఇంకాస్త గట్టిగా కష్టపడితే జీవితాన్ని ఆనందమయం చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ అధికారిగా హోదాను అనుభవిస్తూ ప్రజలకు సేవ చేస్తూ ఆత్మ సంతృప్తి పొందే అవకాశం కేవలం ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని లభిస్తుందని అన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించి పరీక్షా విధానంలో సిలబస్ లో పెద్దగా తేడా ఉండదని విషయ పరిజ్ఞానం అవగాహన ముఖ్యం అని సూచించారు ఎన్ని గంటల పాటు చదివాను అని కాకుండా ఎంత చదివినా చదివిన అంశాలను పరీక్ష ఎలా రాశావు అన్నది అభ్యర్థులకు అవకాశం ఉందని పేర్కొన్నారు కష్టపడే వారే విజేతలు అవుతారని అన్నారు నేర్చుకున్న అంశాలను ఎప్పటికప్పుడు పున:శ్చరణ చేసుకుంటూ ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేసుకోవాలని ఆయన సూచించారు చిన్న చిన్న అవరోధాలను అపజయాలను చూసి కుంగిపోకూడదు అని వాడిని విజయానికి మెట్లుగా వాడుకోవాలని హితవు పలికారు చేతులు లేని విషయాల గురించి ఆలోచిస్తూ సమయం వృధా చేయడం కంటే మనం చేయాల్సిన కర్తవ్యాన్ని పూర్తి స్థాయిలో నిర్వర్తించడం పైనే దృష్టి కేంద్రీకరించాలని హితబోధ చేశారు నిలకడ ఏకాగ్రత తో లక్ష్యాన్ని ఛేదించాలి అని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, జెడ్పి సిఈవో ప్రియాంక, డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్, వారధి సొసైటి బాధ్యులు ఆంజనేయులు, ఎస్సి,ఎస్టి,బిసి, మైనారిటి సంక్షేమ శాఖ జిల్లా అధికారులు నేతానియల్, గంగారాం, రాజ మనోహర్, మధుసూదన్ స్టడి సర్కిల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులు యువతను రెచ్చగొట్టొద్దు...

సున్నితమైన అంశాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దు...

గతంలో మాదిరిగానే ఆర్మీలో నియామకాలు చేపట్టాలి...

50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు...

9715 కోట్ల ధాన్యం కొనుగోలు చేసాం..రైతులకు 7464 కోట్ల చెల్లింపు పూర్తి...

2251 కోట్ల రూపాయలు బకాయి...

సోమవారం సాయంత్రం లోగా రైతులందరి అకౌంట్లలో ధాన్యం డబ్బులు చెల్లింపు...




**కరీంనగర్ , జూన్ 18 (అక్షర వెలుగు):** బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ యువతను రెచ్చగొట్టొద్దని, సున్నితమైన అంశాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని రాష్ట్ర బీసీ,పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. పల్లె ప్రగతి ముగింపు సందర్భంగా చింతకుంట గ్రామంలో క్రీడా ప్రాంగణాన్నీ శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో జరిగిన ఘటన టీఆర్ఎస్ నాయకులు చేపించారని అంటున్న బండి సంజయ్..బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా టీఆర్ఎస్ వాళ్లే చేపించారా అని ప్రశ్నించారు. సున్నితమైన అంశాలపై ఆచితూచి మాట్లాడి సమస్యను పరిష్కారం చేయాలి తప్ప వివాదం చేయొద్దని, మూర?పూ మాటలు మాట్లాడొద్దని అన్నారు. నాలుగేళ్లు మాత్రమే ఉద్యోగంలో ఉంటే దేశ సేవ ఎలా చేస్తారని.. గతంలో లాగే నియామకాలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు పూర్తయిందని, ఇప్పటి వరకు 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు 9715 కోట్ల రూపాయల ధాన్యం కొనుగోలు చేశామని, అందులో 7464 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించడం జరిగిందని అన్నారు. మిగిలిన ధాన్యం రైస్ మిల్లుల వద్ద ఆన్లైన్ పెండింగ్ పూర్తయ్యాక సోమవారం సాయంత్రం లోగా బకాయి ఉన్న 2251 కోట్ల రూపాయలు చెల్లింపు పూర్తి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి జరిగి దేశంలో ఏ అవార్డులు ప్రకటించినా తెలంగాణ కె వస్తున్నాయి.. గ్రామీణ క్రీడల వైపు తిరిగి పిల్లలు మల్లుతున్నారు..గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడానికే క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు.. కొన్ని గ్రామాల్లో సొంత స్థలాలను తమ పిల్లల కోసం క్రీడా ప్రాంగణాలు స్థలాన్ని ఇవ్వడం జరిగింది.ేడు గ్రామలన్ని పరిశుభ్రంగా మారాయి..

# వాహన దారులు ట్రాఫిక్ నియమాలను అనుసరించాలి

డి.సి.ఆర్.బి సి.ఐ .బి.రవీందర్



**మెదక్, జూన్18 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా యెస్.పి శ్రీమతి రోహిణి ప్రియదర్శిని ఐ.పి.ఎ.స్ గారి ఆదేశానుసారం రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలను గురించి, జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా డి.సి.ఆర్.బి సి.ఐ శ్రీ.బి.రవీందర్ గారు మాట్లాడుతూ... చాలా వరకు రోడ్డు ప్రమాదాలు అతివేగం, ట్రాఫిక్ నియమాలను అనుసరించకపోవడం వల్ల జరుగుతున్నాయని అన్నారు. విదిగా ప్రతి వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణలో బాగస్వాములు కావాలని అన్నారు. అలాగే పాపన్నపేట పోలీసు స్టేషన్ పరిది లక్ష్మినగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద కారణాలను తెలియజేస్తూ తేదీ:15.06.2022 నాడు 07:30 గంటల ప్రాంతంలో ఒక వ్యక్తి తన మోటారు బైక్ పై పాపన్నపేట నుండి మెదక్ వైపు తన బంధువుతో కలసి వస్తుండగా లక్ష్మినగర్ హైస్కూల్ వద్దకు రాగానే తన ఎదురుగా ఉన్నటువంటి కారును డివైడర్ లైన్ సింబల్ దాటి ఓవర్ టెక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్నటువంటి ట్రాక్టర్ ని గమనించకుండా అట్టి ట్రాక్టర్ ని డీ కొనడంవల్ల తమ ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఈ ప్రమాదంలో వాహనదారుడు అతివేగంగా ప్రాయాణించడం , హెల్మెట్ వాడకపోవటం , ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్ టెక్ చేయబోయే క్రమంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని గమనించక పోవటం, ఓవర్ టెక్ చేసే క్రమంలో డివైడర్ లైన్ సింబల్ ని దాటి వాహనాన్ని ఓవర్ టెక్ చేయటం వల్ల ప్రమాదం సంభవించి ప్రాణాలు పోవటం జరిగిందని అన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని అన్నారు

# సికింద్రాబాద్ దాడితో భారీ ఆస్తినష్టం

దాదాపు 12కోట్లు నష్టం జరిగిందన్న రైల్వే

**హైదరాబాద్, జూన్ 18 (అక్షర వెలుగు):** సికింద్రాబాద్ అల్లర్లలో ప్రత్యక్షంగా రూ.12కోట్లు ఆస్తి నష్టం జరిగిందని సికింద్రాబాద్ రైల్వే డివిజినల్ మేనేజర్ గుప్తా తెలిపారు. రైళ్ల రద్దు నష్టంపై అంచనా వేస్తున్నామని తెలిపారు. రైళ్లలో తరలిస్తున్న ప్రయాణికుల సామగ్రి భారీగా ధ్వంసం చేశారని పేర్కొన్నారు. ఘటనపై దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయని తెలిపారు. 5 రైల్ ఇంజన్లు, 30 బోగీలు ధ్వంసమయ్యాయని గుప్తా వివరించారు. అయితే డీజిల్ ట్యాంకర్‌కు భారీ ప్రమాదం తప్పిందని, పవర్‌కార్‌కు మంటలంటుకుంటే భారీ ఆస్తి, ప్రాణ నష్టం జరిగేదన్నారు. ప్రస్తుతం అన్ని రైల్వే గూడ్స్‌ను పునరుద్ధరించామని ప్రకటించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని గుప్తా తెలిపారు. సైన్యంలో నియామకాల కోసం కేంద్రం కొత్తగా తెచ్చిన 'అగ్నిపథ్'పై.. ఆర్మీ అభ్యర్థులు ఆగ్రహంతో రగిలిపోయారు. ఆర్మీర్యాలీల్లో అర్హత సాధించి.. వైద్యపరీక్షలు కూడా పూర్తి చేసుకుని పరీక్షలు ఎప్పుడా అని ఎదురు చూస్తున్న వేళ కొత్త పథకాన్ని ప్రకటించడంతో మండిపడ్డారు. పక్కా ప్రణాళిక ప్రకారం దాదాపు రెండు వేల మంది సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశించి పలు రైళ్లను ధ్వంసం చేశారు. ఇంజన్లు, బోగీలకు నిప్పు పెట్టారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై రాళ్లవర్షం కురిపించారు. వారిని అదుపులోకి తెచ్చేందుకు ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు జరిపిన కాల్పుల్లో.. వరంగల్ జిల్లాకు చెందిన యువకుడు మరణించగా, పలువురికి గాయాలయ్యాయి.

# రాకేశ్ శవయాత్రలో పాల్గొనకూడదా

అడ్డోకోవడంలో అర్థం ఉందా: రేవంత్



**మేడ్చల్, జూన్ 18 (అక్షర వెలుగు)** పరామర్శలకు కూడా అధికారపార్టీ పర్మిసన్లు తీసుకోవాలి అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. వరంగ్‌లో రాకేశ్ కటుఉంబాన్ని పరామార్శించేందుకు వెళితే వీరికి వచ్చిన నష్టమేందని అన్నారు. రాకేష్‌ను చంపింది టీఆర్ఎస్.. చంపించింది బీజేపీ అని రేవంత్ రెడ్డి విమర్శించారు. రాకేష్ అంతిమ యాత్రలో పాల్గొనేందుకు వెళుతున్న రేవంత్‌ను ఘట్‌కేసర్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. రాకేష్ కుటుంబాన్ని పరామర్శిస్తే, రాకేష్ భౌతిక కాయానికి నివాళులు అరిస్తే.. వరంగల్ వెళ్తే పోలీసులకు వచ్చే ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. ఇంకా రేవంత్ మాట్లాడుతూ.. 'టీఆర్ఎస్ మంత్రులు రాకేష్ శవయాత్ర చేయొచ్చు.. అలాగే గులాబీ జెండాలు కట్టుకొని యాత్రలో పాల్గొనవచ్చు. మేము వెళ్ళడానికి కూడా ఇన్ని అడ్డంకులా? చావులను కూడా టీఆర్ఎస్ రాజకీయంగా వాడుకోవాలని చూస్తోంది. ప్రజలను ఎక్కువ కాలం మోసం చేయలేరు. త్వరలో సిరిసిల్లలో నిరుద్యోగ డిక్లేరేషన్ ప్రకటిస్తాం. ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలి. ఇది నా పార్లమెంట్ నియోజకవర్గం. అక్కడ కుటుంబాన్ని పరామర్శించాలని వెళ్తున్నది.. రాజకీయాల కోసం కాదు.. ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో చెప్పండి' అంటూ పోలీసులను ప్రశ్నించారు.

# అగ్నిపథ్‌పై ఆందోళనలతో కేంద్రం మరో కీలక నిర్ణయం

సాయుధ బలగాలు, అసోం రైఫిల్స్ విభాగాల్లో పదిశాతం రిజర్వేషన్లు

**న్యూఢిల్లీ, జూన్ 18 (అక్షర వెలుగు):** అగ్నిపథ్‌పై ఆందోళనలు.. కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సైన్యంలో తాత్కాలిక నియామకాల కోసం కేంద్రం తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకంపై ఆందోళనలు చెలరేగుతున్న వేళ.. మోదీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకంలో భాగంగా అగ్నివీరులకు.. కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, అసోం రైఫిల్స్ నియామకాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించనున్నట్లు కేంద్ర హోంశాఖ శనివారం ప్రకటన జారీ చేసింది.అలాగే ఈ రెండు బలగాల్లో చేరడానికి కావాల్సిన గరిష్ఠ వయోపరిమితిలోనూ అగ్నివీరులకు మూడేళ్ల సడలింపు ఇవ్వనున్నట్లు కేంద్ర హోంశాఖ కార్యాలయం ప్రకటించింది. ఫలితంగా తొలిబ్యాచ్ అగ్నివీరులకు వయోపరిమితిలో మొత్తంగా ఐదేళ్ల సడలింపు లభించ నున్నట్లు స్పష్టం చేసింది. కరోనా కారణంగా రెండేళ్లు రిక్రూట్?మెంట్? జరగలేదని.. ఇప్పటికే ఈ ఏడాది అగ్నిపథ్ కింద జరగబోయే నియామకాలకు గరిష్ఠ వయోపరిమితిని రెండేళ్లు పొడిగించిన విషయం తెలిసిందే.సైన్యంలో కొత్తగా ప్రవేశపెట్టిన తాత్కాలిక నియామక విధానం 'అగ్నిపథ్'పై నిరసనలు శుక్రవారం మరిన్ని రాష్ట్రాలకు విస్తరించాయి. యువకుల ఆగ్రహంతో రైల్వే స్టేషన్లు, జాతీయ రహదారులు యుద్ధ క్షేత్రాలుగా మారిపోయాయి. నిరసనకారులు పోలీసులతోనూ బాహాబాహీకి దిగారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌తోపాటు సైనిక ఉద్యోగార్థులు పలు రాష్ట్రాల్లో విధ్వంసానికి పాల్పడ్డారు. రైళ్లకు నిప్పంటిం చారు. రహదారులపై, రైలు మార్గాల్లో బైఠాయించారు. ప్రభుత్వ ఆస్తులపై రాళ్ల దాడులకూ పాల్పడ్డారు. బిహార్, తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణాల్లో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. 234 రైలు సర్వీసులు నిలిచిపోవడంతో దేశవ్యాప్తంగా ప్రయాణాలకు తీవ్ర అంతరాయం కలిగింది.నాలుగేళ్ల కాలపరిమితితో తొలిసారిగా కేంద్రం తీసుకొచ్చిన 'అగ్నిపథ్' సర్వీస్ పథకం కింద తొలిబ్యాచ్‌లో 45 వేల మందిని నియమించనున్నారు. టూర్ ఆఫ్ డ్యూటీ పేరిట ప్రత్యేక ర్యాలీలు నిర్వహించి ఈ నియామకాలు చేపట్టనున్నారు. నాలుగేళ్ల పరిమితితో కూడిన ఈ సర్వీస్‌లో ఎంపికైన వారికి సాంకేతిక నైపుణ్యంతో పాటు క్రమశిక్షణ కలిగినవారిగా తీర్చిదిద్దనున్నారు. ఆర్మీ సర్వీసు పూర్తయ్యాక మెరుగైన ప్యాకేజీతో పాటు తుది దశ ఎంపికలో ప్రతిభ చూపిన 25 శాతం మందికి శాశ్వత కమిషన్‌లో పనిచేసేందుకు అవకాశమివ్వనున్నారు.

# త్వరలో కొల్లాపూర్‌లో మామిడి మార్కెట్

మంత్రి కెటిఆర్ చొరవతో ఐటి పరిశ్రమల రాక

లక్షల మందికి ఉపాధి దక్కుతోంది

మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడి



**నాగర్ కర్నూల్, జూన్ 18 (అక్షర వెలుగు):** త్వరలోనే కొల్లాపూర్ మామిడి మార్కెట్ కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. అలాగే వ్యవసాయ, ఉద్యాన విద్య కోసం పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి నిరంజన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఐటీ మంత్రి కేటీఆర్ చొరవతో కేంద్ర ప్రభుత్వం ఈర్ష్య పడేలా రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటవుతున్నాయని, 19 వేల పరిశ్రమలకు క్లియరెన్స్ ఇచ్చి 16 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించామని మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడించారు. మంత్రి కేటీఆర్ వయసులో చిన్నవాడైనా దక్షతలో అందరికంటే మిన్న అని మంత్రి నిరంజన్ రెడ్డి ప్రశంసించారు. కొల్లాపూర్ లో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో సహచర మంత్రులతో కలసి ఆయన పాల్గొన్నారు. కొల్లాపూర్ రాజా బంగ్లా ప్రాంగణంలో బహిరంగ సభ మంత్రి కేటీఆర్, మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎంపీ రాములు , ఎమ్మెల్యేలు బాలరాజు, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ నిజాంపాష, నాగర్ కర్నూల్ జడ్పీ ఛైర్మన్ పద్మావతి, గద్వాల జడ్పీ ఛైర్మన్ సరిత, వనపర్తి జడ్పీ ఛైర్మన్ లోక్ నాథ్ రెడ్డి , మాజీ ఎంపీ మంద జగన్నాథం తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గానికి సాగు నీరందించేందుకు జూరాల ఎడమ కాల్వ ద్వారా క్రిష్ణానది నీరందించే సింగోటం – గోపాల్ దిన్నె లింక్ కెనాల్ కు 150 కోట్లతో శంకుస్థాపన చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో 2 లక్షల ఎకరాల పైబడి సాగవుతున్న నియోజకవర్గాల్లో కొల్లాపూర్ ఒకటని వెల్లడించారు.

# అభివృద్ధి, సంక్షేమం టీఆర్ఎస్ లక్ష్యం



కేసీఆర్ నాయకత్వంలో అన్ని సమస్యలకు పరిస్కారం

కొల్లాపూర్ నియోజకవర్గంలో రూ. 170 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

బిజెపి తీరుతో దేశం రావణ కాష్టంగా మారిందన్న కెటిఆర్

**నాగర్ కర్నూల్, జూన్ 18 (అక్షర వెలుగు):** టీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పని చేస్తుందని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని సమస్యలను పరిష్కరించు కుంటున్నామని అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో రూ. 170 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలో తాగునీటి కోసం అనేక సమస్యలను ఎదుర్కొన్నాం. తెలంగాణ ఏర్పాటు తర్వాత మంచి నీటి కష్టాలు లేవు. ఎండాకాలం వస్తే రైతుల నిర్బంధిస్తారని, విద్యుత్ అధికారులు సబ్ స్టేషన్లలో ఉండేందుకు భయపడేది. ఇప్పుడు కరెంట్ కష్టాలు కూడా లేవు. వివిధ ప్రభుత్వాల్లో కాని పనులు కేసీఆర్ నాయకత్వంలో పరిష్కారం అయ్యాయని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తన అనాలోచిత నిర్ణయాలతో దేశాన్ని రావణకాష్టంగా మార్చారని రాష్ట్ర మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ నాయకులు మాట్లాడితే విషం చిమ్ముతున్నారు.. అర్థవంతమైన మాటలు మాట్లాడటం లేదని మండిపడ్డారు. హిందూ ముస్లిం మాటలు మాట్లాడి ప్రజలను రెచ్చగొడు తున్నారు. కులపిచ్చోడు, మత పిచ్చోడు మనకొద్దు.. మనకు కావాల్సింది సంక్షేమం, అభివృద్ధి. అభాగ్యులకు ఆసరాగా నిలిచే ప్రభుత్వం మనకు కావాలి. తెలంగాణ ప్రాంతం సుభిక్షంగా ఉంది. ఎవరెన్ని కారుకూతలు కూసినా పట్టించుకోవద్దు అని కేటీఆర్ సూచించారు. వచ్చే నెలలో కొత్త పెన్షన్లు.. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. ఎనిమిది ఏండ్లలోనే ఎన్నో అభివృద్ధి పనులు చేసి చూపించామని కేటీఆర్ తెలిపారు. రూ. 200 ఉన్న పెన్షన్‌ను పది రెట్లు పెంచి రూ. 2016 ఇస్తున్నామని తెలిపారు. 2014కు ముందు కేవలం 29 లక్షల పెన్షన్లు మాత్రమే ఉండే.. ఇప్పుడు ఆ సంఖ్య 40 లక్షలకు చేరిందన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ల కోసం రూ. 800 కోట్లు ఖర్చు పెడితే.. ఇవాళ తెలంగాణ ప్రభుత్వం రూ. 10 వేల కోట్లు ఖర్చు పెడుతున్నదని చెప్పారు. కరోనాతో పాటు ఇతర సమస్యల కారణంగా గత మూడేండ్లుగా కొత్త పెన్షన్లు రాలేదు. వారందరికీ జులై, ఆగస్టు నెలలో కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు లేని వారికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని కేటీఆర్ ప్రకటించారు.కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గోపాల్ దిన్నె రిజర్వాయర్ ద్వారా 25 వేల ఎకరాలకు నీరు ఇవ్వబోతున్నామని కేటీఆర్ తెలిపారు. బాచారం హై లెవల్ కాలువను మంజూరు చేయించే ప్రయత్నం చేస్తామన్నారు. సోమశిల మీద బ్రిడ్జి కావాలని ఎమ్మెల్యే మొండిపట్టు పట్టి సాధించారు. ఆంధ్రాకు, తెలంగాణకు మధ్య కొల్లాపూర్ జంక్షన్‌గా మారిపోయే అవకాశం ఉంది. మామిడి మార్కెట్‌ను కూడా నియోజకవర్గానికి తీసుకొచ్చామన్నారు. ఆహార శుద్ధి పరిశ్రమలను తేవాలని ఎమ్మెల్యే కోరారు. భూమిని కేటాయిస్తే తప్పకుండా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను తీసుకొస్తామన్నారు. సోమశిలలో 35 కాటేజీలు నిర్మించాం. అమరగిరిలో కూడా ఎకో టూరిజం ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామన్నారు. ఉద్యానవన పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు చేయించే ప్రయత్నం చేస్తామన్నారు. 98 జీవోను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. అభివృద్ధే కులంగా, సంక్షేమమే మతంగా, జనహితమే అభిమతంగా టీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు పోతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. 8 ఏండ్లలో ఏ రాష్ట్రంతోనూ ఎలాంటి పంచాయితీలు పెట్టుకోలేదు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేసుకుంటూ ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. కొన్ని పార్టీలు మాత్రం ఒకటే లక్ష్యం పెట్టుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అంటుండు. రైతుల బతుకులు మారుస్తానని అంటున్నాడు. ఆ పార్టీకి ఎన్నో చాన్సులు ఇచ్చాం. 50 ఏండ్ల పాటు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉన్నది. నెహ్రూ నుంచి మొదలు పెడితే రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ దాకా ఈ దేశాన్ని ఏలారు. అయినా అభివృద్ధి జరగలేదు. తెలంగాణను నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీనే అని ధ్వజమెత్తారు. వారి పోకడ చూస్తుంటే హంతకులే సంతాపం తెలిపినట్లు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లింది. వారికి చరిత్ర మాత్రమే మిగిలింది. భవిష్యత్ సున్నా. ఆ పార్టీ గెలిచే పరిస్థితి లేదు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి పరాభవాలు ఎదురవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఉద్ధరించే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీకి కులపిచ్చి ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ఎంపి రాములు తదితరనేతలు పాల్గొన్నారు.





# చలన చిత్రం

## ప్రభాస్ రేంజ్‌కు తగ్గట్లుగా సినిమా ఉంటుంది

### దర్శకుడు మారుతి అభిప్రాయం

టాలీవుడ్‌లో కామెడీ ఎంటర్ టైనర్స్‌కు అసలైన చిరునామా దర్శకుడు మారుతి. స్టార్ హీరోలతో చేసినా అదే ఫార్మేట్‌ను అనుసరిస్తాడు. తాజాగా గోపీచంద్ హీరోగా 'పక్కా కమర్షియల్'అనే మూవీని వినోదాత్మకంగా తెరకెక్కించిన మారుతి.. ఆ చిత్రాన్ని జూలై 1న థియేటర్స్ లోకి వదలుతున్నాడు. తదుపరిగా మారుతి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో ఓ సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. ఇంకా అధికారికంగా ప్రకటించనప్పటికీ.. 'పక్కా కమర్షియల్' ప్రమోషన్స్‌లో భాగంగా జరిగిన మీడియా ఇంటరాక్షన్‌లో ప్రభాస్ తో చేయబోయే సినిమాకు సంబంధించిన ఆసక్తికరమైన విశేషాల్ని వెల్లడించాడు. ప్రభాస్, మారుతి కాంబో అనేసరికి అనేక సందేహాలు తలెత్తాయి. అంత పెద్ద హీరోని మారుతి హ్యాండిల్ చేయగలడా? ఎలాంటి కథాంశంతో అభిమానుల్ని మెప్పిస్తాడు? అనే కామెంట్స్ వచ్చాయి. వాటన్నిటికీ మారుతి తనదైన శైలిలో సమాధానం చెప్పి.. అభిమానులకు ఊరట కలిగించాడు. ప్రభాస్ తో సినిమా తీయడం అన్నది ఖరారైపోయింది. నా మార్క్ సినిమాకి ప్రభాస్ యాక్షన్ తోడవుతోంది. ప్రభాస్ కు నేను పెద్ద అభిమానిని. ఆయన సినిమాలు ఎలా ఉండాలని నేను కోరుకుంటానో.. ఆయన్న అలాగే చూపిస్తాను. ప్రభాస్ ఫ్యాన్స్ ఆశించే విధంగానే ఈ సినిమా ఉంటుంది. ఒక బుజ్జిగాడు , ఒక డార్లింగ్ తరహా కథనే ఆయనకి వినిపించాను. ఆ సినిమాలకు మించి ఈ సినిమా ఉంటుంది'.. అని మారుతి తెలిపాడు. ఈ సినిమాకి 'రాజా డీలక్స్' అనే టైటిల్ ను ఖాయం చేసినట్టు ఇదివరకే వార్తలొచ్చాయి. ఆ టైటిల్ ను ఖాయం చేస్తున్నట్టు కానీ, లేదా వేరే టైటిల్ ను కన్ఫర్మ్ చేస్తున్నట్టుగానీ ఇంతవరకూ ఎలాంటి సమాచారం లేదు. ఇంకా ఈ సినిమాలో ముగ్గురు కథానాయికలు నటిస్తున్నట్టు.. అనుష్క, మాళవికా మోహనన్ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు వార్తలొచ్చాయి. వాటి విషయంలోనూ ఇంకా క్లారిటీ రాలేదు. 'పక్కా కమర్షియల్' చిత్రం విడుదల కాగానే. మారుతి ఈ సినిమాకు షిఫ్ట్ కానున్నాడు.






## త్వరలో ప్రారంభం కాఫీ విత్ కరణ్' సీజన్ 7

### స్టార్ హీరోయిన్ సమంతతో టాక్ షో

హిందీలో క్రేజీ టాక్ షో అయిన 'కాఫీ విత్ కరణ్' సీజన్ 7 త్వరలో ప్రారంభం కాబోతుంది. స్టార్ హీరోయిన్ సమంత ఈ టాక్ షోలో పాల్గొంటుందని ఇటీవల సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆమెకు సంబంధించిన ఎపిసోడ్‌ను షూట్ చేసినట్టు తెలుస్తోంది. బాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్, డైరెక్టర్ కరణ్ జోహార్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ టాక్ షోకు ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంది. ఇప్పటికే, బాలీవుడ్ స్టార్స్‌తో కరణ్ 6 సీజన్లను సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేశారు. అయితే, ఇటీవల ఆయన 'కాఫీ విత్ కరణ్' ఇకపై ఉండబోదని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. మళ్ళీ కొంతసేపటికే, ఈ షో సీజన్ 7 త్వరలో స్టార్ట్ కాబోతుందని చెప్పి సర్‌ప్రైజ్ ఇచ్చారు. అంతేకాదు, ఈసారి కరణ్ సీజన్ 7లో ఎక్కువగా సౌత్ స్టార్స్‌తోనే సందడి చేయబోతున్నట్టు తెలుస్తోంది.ఇప్పటికే, సమంత, సాయి పల్లవి, రానా , విజయ్ దేవరకొండ, నిత్యా మేనన్ లాంటి వారిని తన షోకు ఇన్‌వైట్ చేసినట్టు సమాచారం. ఇక ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తల ప్రకారం సమంత తాజాగా 'కాఫీ విత్ కరణ్' టాక్ షోకు సంబంధిచిన ఎపిసోడ్ షూట్‌ను పూర్తి చేసినట్టు తెలుస్తోంది. 'ది ఫ్యామిలీ మేన్ సీజన్ 2'తో సమంతకు బాలీవుడ్‌లో క్రేజ్ బాగానే పెరిగింది. ఈ టాక్ షో హిందీ ప్రేక్షకులకు మరింత దగ్గర చేయడం ఖాయమని టాక్ వినిపిస్తోంది. అంతేకాదు, సమంత, నాగ చైతన్య విడిపోయిన తర్వాత ఎక్కడ కూడా ఆమె దీనికి సంబంధించిన విషయాలను చెప్పేందుకు ఇష్టపడలేదు. అయితే, కరణ్ తన షో ద్వారా ఈ విషయాలను బయటికి లాగినట్టు గాసిప్స్ వినిపిస్తున్నాయి. 'కాఫీ విత్ కరణ్ 7'లో సమంత ఎలాంటి ఆసక్తికరమైన విషయాలను చెప్పారో. కాగా, ఈ టాక్ షో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రసారం కానుంది.




## పక్కా కమర్షియల్‌గా ఉంటుందన్న గోపీచంద్

గోపీచంద్ - రాశి ఖన్నా జంటగా దర్శకుడు మారుతి 'పక్కా కమర్షియల్' సినిమాను రూపొందించాడు. గీతా ఆర్ట్స్, యూవీ వారు కలిసి ఈ సినిమాను నిర్మించారు. సత్యరాజ్ .. రావు రమేశ్ .. అనసూయ ముఖ్యమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి జేక్స్ బిజోయ్ సంగీతాన్ని సమకూర్చాడు. జులై 1వ తేదీన ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. ఈ కథను రాసుకున్న తరువాత గోపీచంద్ గారిని కలుసుకోవడం జరిగింది. అంతేగానీ గోపీచంద్ గారిని దృష్టిలో పెట్టుకుని రాసిన కథ కాదు. ఇంతవరకూ నేను చేసిన సినిమాల్లో కామెడీ ఉంది. కానీ ఈ సినిమాలో దాని వాటా ఎక్కువగా ఉంటుంది. గీతా ఆర్ట్స్ వారితోనే ఎక్కువ సినిమాలు చేయడానికి కారణం వాళ్లు నన్ను గుత్తాకి తీసుకోవడమే. అందువల్లనే వాళ్లతో కలిసి అక్కడక్కడే తిరుగుతూ ఉంటాను. ఇక యూవీ వాళ్లు కూడా నాకు మంచి ఫ్రెండ్సే. థియేటర్లు కళకళలాడాలనే ఉద్దేశంతోనే టిక్కెట్ల రేట్లు అందుబాటులో ఉంచామని చెప్పాడు. గోపీచంద్ మాట్లాడుతూ .. 'నా సినిమాల్లో యాక్షన్ ఎక్కువగా ఉంటుంది. ఈ సినిమాలో ఆ యాక్షన్ అనేది కామెడీని కలుపుకుని నడుస్తుంది. ఇంతకుముందు చేసిన 'రణం' .. 'లౌక్యం' తరహాలో ఈ సినిమా ఉంటుంది. నా హీరోయిజం ఎంతమాత్రం తగ్గకుండా కామెడీ ఉంటుంది .. అదీ కొత్తగా ఉంటుంది. నా సినిమాల టైటిల్స్ విషయంలో నాకు ఎలాంటి సెంటిమెంట్స్ లేవు. గతంలో కొన్ని టైటిల్స్ విషయంలో అలా జరగడం వలన అలా అనుకున్నారంతే' అని అన్నారు. ఒక రాశి ఖన్నా మాట్లాడుతూ .. 'చాలా కాలం తరువాత మళ్లీ ఒక మంచి పాత్ర దొరికింది. ఈ పాత్ర నాకు బాగా నచ్చింది .. ఆడియన్స్ కి వెంటనే కనెక్ట్ అవుతుంది. నా పెళ్లి విషయానికి వస్తే అది దేవుడి చేతిలో ఉంది. పేరెంట్స్ సంబంధాలు చూస్తున్నారు' అంటూ చెప్పుకొచ్చింది.



## కాజల్‌తో నటింపచేసేందుకు నిర్మాతల యత్నాలు

కాజల్ అగర్వాల్ ప్రస్తుతం అమ్మతనంను ఆస్వాదిస్తూ ఉంది. హీరోయిన్ గా ఆమె బిజీగా ఉన్న సమయంలోనే పెళ్లి చేసుకుని తల్లి అయ్యింది. కాజల్ అగర్వాల్ కూడా సెకండ్ ఇన్నింగ్స్ ను మొదలు పెట్టబోతుందనే వార్తలు వచ్చాయి. చందమామ బ్యూటీ కాజల్ అగర్వాల్ తల్లి అయినా కూడా ఆమె అందం ఏమాత్రం తగ్గలేదు అని ఆమె తాజా ఫోటో షూట్ ను చూస్తే అర్థం అవుతుంది. అందుకే ఆమెను మళ్లీ తమ సినిమాల్లో నటింపజేసేందుకు ఇద్దరు ముగ్గురు నిర్మాతలు ఆమెను సంప్రదించేందుకు ప్రయత్నించారట. కాని ఆమె సున్నితంగా ఆ ఆఫర్ లను తిరస్కరించినట్లుగా సమాచారం అందుతోంది. ప్రస్తుతం అమ్మతనంను ఆస్వాదిస్తున్న కాజల్ అగర్వాల్ తదుపరి సినిమాను కమిట్ అవ్వడానికి వచ్చే ఏడాది వరకు వెయిట్ చేయాలని భావిస్తుందట. గర్భం దాల్చడం వల్ల కాజల్ అగర్వాల్ కాస్త వెయిట్ పెరిగిన విషయం తెల్సిందే. ఆ కారణంగానే కొన్నాళ్ల పాటు వెయిట్ చేసి ఆ తర్వాత సినిమాల్లో రీ ఎంట్రీ ఇవ్వాలని కాజల్ భావిస్తుందట. టాలీవుడ్ లో దాదాపు యంగ్ స్టార్ హీరోలు అందరితో కలిసి నటించిన ఈ అమ్మడు చిన్న హీరోలతో కూడా నటించి అత్యధిక హీరోలతో నటించిన ఘనత దక్కించుకుంది. హీరోయిన్ గా ఈమె చేసిన పాత్రలు కూడా చాలా ఎక్కువే ఉన్నాయి. అందుకే ఈమె మళ్లీ సినిమాల్లో నటించాలని.. వరుసగా సినిమాలు చేయాలని అది కూడా హీరోయిన్ గా సినిమా లు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. అది వచ్చే సంవత్సరం సాధ్యం అవుతుందని ఆమె సన్నిహితుల ద్వారా తెలుస్తోంది.

## కన్నడ సినిమాతో మళ్లీ జెనీలియా తెరంగేట్రం

నటి జెనీలియా వెండితెరపై మళ్లీ సందడి చేసేందుకు సిద్ధమైందని గత కొద్ది రోజులుగా ప్రచారం సాగుతోంది. గాలి జనార్దన్‌రెడ్డి కుమారుడు కిరిటీ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రంలో ఆమె ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఆ పాత్ర ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ సీఈవో అని తెలుస్తోంది. ఇందులో నటిస్తే జెనీలియా పదేళ్ల తర్వాత తెరపై మెరవనుందని అనుకోవచ్చు. గాలి జనార్ధన్‌రెడ్డి కుమారుడు కిరిటీ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రంలో ఆమె ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ పాత్రకు కథలో ప్రాధాన్యమున్నట్లు చెబుతున్నారు. తెలుగు-కన్నడ భాషల్లో రూపొందుతున్న ఈ చిత్రంలో శ్రీలీల కథానాయిక. రాధాకృష్ణ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని వారాహి చలన చిత్రం బ్యానర్‌పై సాయి కొర్రపాటి నిర్మిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ దీనికి స్వరాలిందిస్తున్నారు. కన్నడ ప్రముఖ నటుడు రవిచంద్రన్ ఇందులో మరో ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమాతో పదేళ్ల క్రితం తెలుగు చిత్రం 'నా ఇష్టం' తర్వాత జెనీలియ తెరపై కన్పించినట్లవుతుంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది.



## టిక్కెట్ల రేట్ల తగ్గింపు సరైనదే

### ప్రముఖ దర్శకుడు ఆర్జీవీ కామెంట్స్

అధిక టికెట్ రేట్ల కారణంగా ప్రేక్షకులు థియేటర్స్‌కి రావడం తగ్గించేశారు. ఎలాగూ మూడు లేదా నాలుగు వారాల్లో ఓటీటీలోకి వస్తుంది కదా.. అప్పుడు చూడొచ్చులే అనే భావనకు వచ్చేస్తున్నారు.దీంతో నిర్మాతలు ఓ మెట్టు దిగొచ్చారు. సాధారణ టికెట్ ధరలతో సినిమాలు రిలీజ్ చేయడం మొదలు పెట్టారు. ఈ మేరకు ప్రెస్ మీట్లు - ప్రకటనలు - పోస్టర్స్ వదలాల్సిన పరిస్థితి వచ్చింది. ఒకప్పుడు రేట్లు పెంచమని అడిగిన వారే.. ఇప్పుడు తక్కువ ధరలతో సినిమాలు విడుదల చేస్తుండటం గమనార్హం.ఈ పరిణామాలపై లేటెస్టుగా వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందిస్తూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. టికెట్ రేట్లు తగ్గిస్తూ సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాన్ని తాను సమర్థిస్తున్నట్లు చెప్పారు.ధరల పెంపు కోసం పోరాడిన మేమంతా జోకర్లమని అన్నారు. 'కొండా' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా రామ్ గోపాల్ వర్మ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సినిమా టికెట్ రేట్లు పెంచమని అడిగి అందరం 100 పర్సెంట్ జోకర్లం అయిపోయాం. అందులో డౌటే లేదు. ఇది పూర్తిగా వైయస్ జగన్ విజయమని చెప్పాలి. దాన్ని డ్గి÷న్ చేయడం కన్నా మూర్ఖత్వం ఉండదు' అని అన్నారు. 'ఆ టైంలో ఏదో అయిపోతుందని అంతా అకుంటాం. దాని పర్యవసనాలు ఏంటని ఎవరూ ఆలోచించరు. ఆ వీరావేశంలో అందరం రాద్దాంతం చేసాం. ఆ టికెట్ రేట్లు పెంచారు. రెండు మూడు సినిమాలు ఆడకపోయే సరికి దిగొచ్చాం అన్నారు

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com